



మంజుశ్రీ

రామభద్రరావుకి చాలా భయమేసింది. ఇది వరలో అనేక రకాలైన వార్తలు విన్నాడు. అవి పంతులో, పుకార్లో, మరి నిజంగానే జరిగాయో! కాలేజీలో ఫలాని ఇన్విజిలేటర్‌ని ఎగ్జామినేషన్ హాములోనే అవమానించారనీ, యీ కాలేజీలో సాయంకాలం, ఫలాని లెక్చరర్ గారింటిదగ్గర కాపుండి, అయన్ని కొట్టారనీ, ఇత్యాదిగా స్టాఫ్ రూమ్‌లో, తోటి లెక్చరర్లు, అదేదో చాలా ఆసక్తికరమైన విషయాలుగా చర్చించుకోవటం, రావుకి చాలా అసహ్యం కూడా అనిపించింది.

రావు కాలేజీలో చేరి రెండు సంవత్సరాలే అయింది. అలా కాలేజీలో చేరే అదృష్టం పట్టటానికి రెండు సంవత్సరాలు ఎదురు చూడాల్సి వచ్చింది. ఈ రోజుల్లో కాలేజీ ఉద్యోగం రావటమనేది చాలా అరుదైన అదృష్టాలలో ఒకటి. రెండేళ్ళు అసంతృప్తితో వెయిట్ చేసినా, మంచి ఉద్యోగమే దొరికిందికదా అన్న తృప్తి, సంతోషమూ రావు పొందాడు.

పిల్లలు మొదటి క్లాసుల్లో చిన్న చిన్న పరీక్షలు పెట్టాడు. దబాయించి చూశాడు. టపాకాయలు కాల్చారు రామభద్రరావు లోపల కొంచెం ఏడ్చినా, పైకి కోపాన్ని, లోపల పళ్లు పటపటలాడించి, పైకి స్నేహాన్ని కనబరిచాడు. పాఠాలు ఆసక్తిగా చెప్పేసరికి నెలరోజుల్లోనే అలవాటు పడిపోయాడు. నాకు సీవు తోడులే నిన్నువిడిచి పోనులే అనుకున్నారు కుర్రాళ్ళున్నూ. ఏం చేస్తాడుకనుక, ఎవరు చేసుకున్నది వాళ్ళే అనుభవించాలికదా!

అట్లా అని "రావు" వాళ్ళకు లెక్చరర్‌కావటం వాళ్ళకర్మ అని ఎంతమాత్రం అనుకోవల్సిన పనిలేదు. చురుకైనవాడు, బహు నెమ్మదస్తుడు, మర్యాదస్తుడు, మంచివాడూ అని ఏడాదైనా తిరగకముందే మంచిపేరు తెచ్చుకున్నాడు. విద్యార్థులతో కలిసిమెలిసి వుండేవాడు.

ఎక్కడైనా జావేకాని వంగతోటదగ్గర మాత్రం కాదన్నట్లుగా ఎగ్జామినేషన్‌హాల్లో, విద్యార్థులదగ్గర లెక్చరర్ సామర్థ్యాలూ, మాటకారితనం, మంచితనం ఏవీ పనికిరావు. కళ్ళు మూసుకుంటే ఏ పొరపొచ్చాలురావు. కాగితాలు పట్టుకుంటే తాను ఇంకా కొత్తకనుక రభరభలు తప్పవు. ఇదీ రావు భయం.

క్రిందటి సంవత్సరం మొదటి ఏడు కనుక ఇన్విజిలేషన్ వేయలేదు. ఈసారి తప్పక, ప్రతివాళ్ళూ ఇన్విజిలేట్ చేయాల్సిందే అని యూనివర్శిటీనుండి తాఖీదు వచ్చిందట. రామభద్రరావుకు ఇన్విజిలేషన్ తప్పించుకునేమార్గం కనపడకపోయింది.

ఇదే ఇప్పుడు వచ్చిన బెడద.

వారం రోజులుగా భయపడుతున్నాడు. తనకు కొన్ని విలువలున్నాయి. చూసీ చూడనట్లుగా వుండటం అంతరాత్మ వొప్పదు. అసలట్లా చేయలేడు. తనకు తాను ద్రోహంచేసుకున్నట్లుగా బాధపడతాడు. క్లాసు తీసుకోకపోయిన రోజునా, పాఠం సరిగా చెప్పలేకపోయాననుకున్న రోజునా, బాధపడేవాడు. ఒకరిద్దరు మిత్రులు తమతమ అనుభవాలు తనతో చెప్పారు. ఇంకా స్టాఫ్‌రూమ్‌లో, సహోద్యోగులు, పరీక్షలూ, విద్యార్థుల ప్రవర్తనా గూర్చి మాట్లాడుకుంటూవుంటే తాను విన్నాడు. అదే భయం.

బింకంగానే హాల్లో ప్రవేశించాడు. కాగితాన్ని తీసి అవతల పెట్టమనీ, తానుకనుక కాపీ చేస్తుండగా చూస్తే, బయటకు నిర్దయగా గెంటువేస్తాననీ హుంకరించాలనుకున్నాడు. కొంచెం వొడ్డూ పొడుగూవున్న పలుగురైదుగురు విద్యార్థులు, వులుకూ పలుకూ చూశారు. 'ఎట్లాచూసినా నాకేం భయంలేదు. జాగ్రత్త. నాధర్మంనేను నెరవేర్చుకోక తప్పదు. నా దగ్గర శషభిషలు పనికిరావు' అని హుంకరించాడు.

దాంతోవణుకుతూనే ఆన్సర్ పేపర్లు పంచాడు. రోల్‌నెంబర్ జాగ్రత్తగా వెయ్యమని హెచ్చరించాడు. తరువాత కొంచెం స్థిమితంగా, తన పనులు నిర్వర్తించాడు. అయితే బిక్కుబిక్కుమంటూనే వున్నది. ఎవడైనా కాగితాలుతీస్తే వాణ్ణి బెదిరించి ఎట్లా తీసుకోవాలి. వాడివ్వనంటే ఏం చెయ్యాలి. పరీక్షాధికారిగా వుండే (సూపరింటెండెంటు) అతడికి రిపోర్టుచేయాలా. ఈ విచికిత్స మనసులో మెదులుతూ వుండగా, బెంచీలమధ్య వరసల్లో తిరుగుతున్నాడు రావు.

అందరూ తమకు తోచిన సమాధానాలు తాము వ్రాసుకుంటున్నారు. కొందరు తలలు గోక్కుంటునూ, మరికొందరు వ్రాస్తున్న కలాలు, నోట్లో వుంచి ఆలోచనల్లో మునిగిపోతూనూ మళ్ళా ఏదో బరుకుతున్నారు. ముప్పైమంది విద్యార్థులే వున్నారు కాబట్టి, మవ్వొక్కడివే చూసుకో యీ హాలు అని పంపించారు పైన. వీళ్ళు తన క్లాసువాళ్ళు కారు. ఒకరిద్దరిందులో తన ఈడువాళ్ళుకూడా వున్నట్లున్నది. వాళ్ళవాలకం చూస్తుంటే మనసులో ఏమిటో దడగాకూడా వుండకపోలేదు.

అనుకున్నంతా అయింది. ఎవడో ఆన్సర్ పేపర్‌లో కాగితంపెట్టి మధ్యమధ్య ఏమీ తెలియని వాడిలాగా, తెలివిగా బరుగుతున్నాడు. రావు చూశాడు. గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి. ముచ్చెమటలు పోశాయి. వాడి ధైర్యమేమిటో, తెగింపు ఏమిటో?

రావుకు వాడి దగ్గరకుపోయి ఆ కాగితాలు లాక్కునే ధైర్యం లేకపోయింది. అందుకని గొంతు సవరించుకుని గట్టిగా గర్జించాడు. అటూ ఇటూ గబగబా తిరిగాడు. తన అదృష్టం బాగుంది.

తాను వీపు వెనక్కు తిప్పినప్పుడు, ఆ కాగితాన్ని తీసేసినట్లున్నది. అదే చాలు తనకు. ఇది ఆత్మ వంచన కాదా, తన విద్యుక్త ధర్మాన్ని తాను నిర్వహించినట్లేనా! ఇప్పటికేవాడు. కాపీ చేసేసి వుంటే! పోనీ గుడ్డిలోమెల్ల, తాను చూడగానే, మాన్పించాడుగదా! రావు తన మనస్సుకి ఎట్లాగో నచ్చచెప్పుకుని, అటూ ఇటూ తిరుగుతున్నాడు.

అప్పుడు ఆఫీస్‌నుండి రిజిస్టరు వచ్చింది. అందులో హాజరైన వాళ్ళూ, ఆబ్‌సెంట్ అయిన వాళ్ళూ మొదలైన వివరాలు నింపి. సంతకం పెట్టి పంపించాడు.

ఇద్దరి పైన తనకు అనుమానంగా వుంది. వాళ్లు కూడా సందు దొరుకుతుందేమోననే చూస్తున్నారు. మానవ ప్రకృతి ఎంత విచిత్రమైందో ఏది కూడదో దానిపైనే ఆశ. ఆసక్తి. తాపత్రయం. కూడని పని చేయటంలోనే తృప్తి. ఆనందం. సులభంగా పైకి పైకి రావాలి. ఇతరులను మోసగించాలి.

ఇంతలో పరీక్షల నిర్వహణాధికారి వచ్చాడు. ఆ వరసల మధ్య పటాటోపంగా తిరుగుతున్నాడు. ఎంతో వినయంగా రామభద్రరావు కూడా అతని వెంబడి తిరిగాడు. ఈ సూపరింటెండెంటు కాలేజీలో సీనియర్ లెక్చరర్. ప్రిన్సిపాల్ తరువాత ప్రిన్సిపాల్ అంతవాడు. తాను నిర్వహిస్తున్న తీరు చూచి, అతడు మెచ్చితే, సంతృప్తిపడితే తనకది చాలా తృప్తికలుగజేస్తుంది.

"పేపరెలా వున్నది? ఎడిషనల్ షీట్లు పంపు తాను. వేరే పిచ్చిపేషాలేం లేవుగదా" అని భావ స్ఫోరకంగా, ఒక కన్ను మూసి, మూతి అసహ్యంగా వంకర చేసి అడిగాడు.

"ఏం లేదు, అంతా బాగానే వున్నది."అన్నాడు రావు.

తాను కూచుండే చోటుకు రెండు ప్రక్కలా, గది మూలలలో రెండు వరసల బెంచీలు ఒకదాని కొకటి వెనక వేసివున్నారు.

గోడ ప్రక్కనే ఒకమూల ఒక లేత కుర్రాడు కూచుని వ్రాస్తున్నాడు. కలమేమీ సాగటం లేదు. దిక్కులు చూస్తున్నాడు. కలం వెనుకవేపు కొరుకుతున్నాడు. మధ్యమధ్య చాలా గాఢంగా ఆలోచిస్తున్నాడు. పరీక్షహాలులో అలా ప్రవర్తించేవాళ్ళంటే రామభద్రరావుకి చాలా అసహ్యం.

ఇక ఆ హాల్లోంచి వెళ్ళిపోతూ, పరీక్షల నిర్వహణాధికారి 'రావు'ను పక్కకు పిలిచాడు. రావుకి ఏమిటో నని ఉత్సుకతా తొందరా కలిగాయి.

"అదుగో ఆ మూల కూర్చున్నాడే. ఎర్రగా. బొద్దుగా వున్నాడు. వాడెట్లా వ్రాస్తున్నాడు ఇవాల్టి పేపరు?"

'తనకేం అవసరం'

రామభద్రరావు మాట్లాడలేదు.

"ఇవాళ గ్రామర్ పేపర్ కదా! బిట్స్ అవీ చాలా వుంటాయి, ఏ నాలుగో ఐదో బిట్స్ వ్రాసినా పాసైపోతాడు." అన్నాడు ప. అ. (పరీక్షల అధికారి.)

"అవునుసార్! ఇవాలిపేపర్‌లో మార్కులు స్కోర్‌చేయటం చాలా సులభం. పేపర్‌కూడా చాలా సులభంగావుంది" అన్నాడురావు. 'వీళ్ళ మొహం లేద్దురూ, ఎంత 'యీజీ' అయినా వీళ్ళంతే వాళ్ళకు 'గ్రామరేంవచ్చు. దానికితోడు మన కోచింగ్ అట్లానేవుంది. ఏంలేదు. ఆ హరగోపాల్ మనకమిటీ సెక్రటరీగారబ్బాయి. మీకు తెలుసో లేదో కాస్త కనిపెట్టి వుండు రావు."

"అంటే ఏమిటంటున్నారుమీరు" అని ఆసక్తిగా అడిగాడు రావు.

"ఆ ఏంలేదయ్యా. సరిగా రాశాడో లేదోచూసి. ఐదారు 'బిట్లు' చెప్పేసెయ్ క్రిందటిసారికూడ నాలుగుమార్కుల్లో తప్పాడు. రావుకి తలకొట్టివేసి నంతపని అయింది. ప. అ. తనతో ఇంత నిస్సంకోచంగా చెప్తున్నాడు. తప్పుడుపని చెయ్యమని. తననుగూర్చి. అతడెంత తేలిగ్గా తీసుకుంటున్నాడో! చాలా విచారం కలిగింది రావుకు. ముఖమంతా మలినపరచుకుని ప. అ. వేపు మౌనంగా చూశాడు.

"కానీయ్‌రావ్, ఏదో నీకు తోచిందిచెప్పు. వాడు

## అర్హతలు

పదేళ్ళ సర్వీసుండి రిట్రెంచ్ అయిన ఓ మాజీ ఉద్యోగి ఓ మినిస్టరుగారి దగ్గర కెళ్ళి మొరపెట్టుకున్నాడు. ఆ మినిస్టరుగారు అతని భుజం తట్టి "నీకేమయ్యా, అం నీ వయసు 35 దాటిందాయె. ఏ పార్టీతోనూ సంబంధమూ లేదంటున్నావు, ఏ ఉద్యోగమూ చెయ్యటంలేదు అంటే నీకు భారత రాష్ట్రపతి పదవికి పోటీచెయ్యటానికి కావల్సిన అర్హతలన్నీ ఉన్నవన్నమాట" అంటూ ధైర్యం చెప్పారు.

పాస్‌కాకపోవటం మనకుపీడ" అని మళ్ళీ అసహ్యంగా కన్నుమూసి కన్నుతెరిచాడు అతడు అని నిశ్చింతగా వెళ్ళిపోయాడు.

రామభద్రరావు కాళ్లు వణికాయి. కళ్లు జేవురించాయి. నిస్పృహగా కుర్చీలో కూలబడిపోయాడు.

ఇదివరలో తాను రకరకాల వార్తలు వింటూ వచ్చాడు. కొందరు విద్యార్థులు, పరీక్ష పేపర్లు ముందేతెలుసుకోగల అవకాశాలున్నాయనీ. కొందరు మార్కులు వేయించుకోగలరనీ, కొందరు ఇంకా అవినీతి చర్యలకు పాల్పడుతూ వుంటారనీ, విన్నప్పుడు చాలా దుఃఖం కలిగేది రావుకు.

ఇప్పుడితడు బాధ్యతగల వ్యక్తి. తనను అవినీతికి పాల్పడమని ప్రోత్సహిస్తున్నాడు. నిజంగా తన భవిష్యత్తంతా ఇతడి చేతిలోనే గనక వుండే టట్లయితే. ఇతడి ప్రమాణాలను అందుకోలేకపోతే తన గతేంకావాలి! దేశమంతా ఇట్లా తగలబడిపోతున్నది. పవిత్రమైన బాధ్యతతో కూడిన వృత్తి అనుకునే ఉపాధ్యాయవృత్తిలోకూడా ఇంత అవినీతి వుంటే ఇంకఎట్లా? స్కాలర్‌షిప్స్ ఇచ్చేందుకు డబ్బు తీసుకుంటారనీ. పెద్ద పెద్ద ప్రొఫెసర్లే ఆశ్రితపక్షపాతం చూపుతారనీ. నిరాఘాటంగా కాపీలు చేస్తారనీ. మార్కులు వేయించుకుంటారనీ వింటే, రావుకి ముఖమంతా రక్కుకోవాలనిపించేది. గొంగడిలో అన్నమైందీ దేశపు భవిష్యత్తు.

ఇతణ్ణి తను ఖాతరుచేయాల్సిన పని లేదు. ఏమైతే అదే అవుతుంది. గుప్పెళ్ళుబిగించి కుర్చీలో కూర్చున్నాడు రావు.

ఆమూల గోడపక్క కూర్చున్న కుర్రాడు. ప. అ. వచ్చి క్లాసు రూములో తిరిగిపోవటమూ 'ఇన్విజిలేటర్'తో ఏమిటోమాట్లాడటమూ చూశాడు. ధైర్యంవచ్చింది కాబోలు, లేక తననుగూర్చి ప. అ. రికమెండ్ చేసివుంటాడనుకున్నాడో ఏమో ఓ కాగితంతీసి బయటికి తీస్తున్నాడు. వాడి వీపు వున్న పళంగా బద్దలుచేదామన్నంత కోపంవచ్చింది రావుకు. వెధవమొహం, వెధవసెక్రటరీ. వెధవ కొడుకు. వెధవజన్మ, వెధవఉద్యోగం ఉగ్రస్వరూపంతో వెళ్ళి ఆ కాగితం లాక్కున్నాడు. ఆ కుర్రాడు ముందు తెల్లబోయి చూసినా. తరువాత ఎర్రగా చూస్తూ రొప్పాడు. 'బ్రూస్ అండ్ స్పైడర్' కథలో చిన్న పేజీలో యిరికించి యిరికించి వ్రాశాడు. వెధవా, యీ కథలో నీతినిబట్టే ఇంకా నాలుగుసార్లు పరీక్షరాయి, అని మనసులోనే తిట్టాడు రావు వాణ్ణి. వాడుచూడు నిన్నేంచేస్తానో అన్నట్లు చూడడం చాలా అసహ్యాన్ని చిరచిరను కలిగించింది రావుకు. తన క్లాస్‌మేట్ ఒకడువుండే వాడు. బి. ఏ. చదువుకునేరోజుల్లో వాడు ప్రతిపరీక్షలోనూ కాపీ కొట్టేవాడు. వాడిప్పుడు రేడియో స్టేషన్లో పెద్ద ఉద్యోగస్థుడు. అంతులేని ప్రచారం వాడి గొంతుకూ, వాడు చెప్పే నీతులకూ. రామభద్రరావు కుర్చీలో కూర్చుండిపోయాడు అలసిపోయి. అక్కడక్కడ చెవులు కొరుక్కుంటున్నారు విద్యార్థులు. తల వేడెక్కిపోయి పట్టించుకోలేదు రావు. ఎన్నెన్ని విషయాలో గుర్తువచ్చాయి. తానూ చిన్నతనాన ఒకప్పుడు, ముందువాడి పేపరులో చూసి వ్రాస్తుంటే, వాచర్‌వచ్చి, బయటకు వెళ్ళగొట్టేశాడు. నీతినీ, న్యాయాన్నీ, చట్టాన్నీ, అర్థం చేసుకోవటం చాలా కష్టం. సిటీబస్‌లో, కుర్రాళ్లు టికెట్ తీసుకోకుండా, కండక్టరుచేతిలో ఐదో పదో పైసలుంచి, నవ్వుకుంటూ చాలా తెలివికలవాళ్ళ మనుకుంటూ దిగిపోవడం చాలా బాధ కలిగించేది రావుకు. ఈ మధ్యనే పేపర్లో చదివాడు. టికెట్ తీసుకోకుండా రైలు ప్రయాణాలు చేసే వాళ్ళలో ప్రొఫెసర్లూ, డాక్టర్లూ, బడా బడా పెట్టుబడిదార్లూ, కాలేజీ కుర్రాళ్ళూ, తెల్లగుడ్డ లేసేవాళ్ళూ, ఎందరో వున్నారుట. వాళ్ళవలన కోటి రూపాయల నష్టం వచ్చేనట. చాలా నిస్పృహ కలిగింది రావుకు. ఈ పన్నెండున్నరతో, పీడ వదిలిపోతుంది. ఆతరువాత తాను 'భవానీ' వాళ్ళింటికి వెళతాడు. చాలా రోజులైంది భవానిని చూసి. ఈ మధ్య తీరిక వుండటం లేదు తనకు.

తాను ఎమ్. ఏ. చదువుకునేరోజుల్లో వాళ్ళింట్లో కాపురముండేవారు. 'రావు' భవానిని చదువుకునే

(మిగతా 48 వ పేజీ)

పాత్ర పోషణములో శ్రీ రంగాచార్యుల వారు యెంతో నేర్పును ప్రదర్శించినారు. సాధారణముగా చదివినప్పుడు గ్రామపెద్ద లందరూ స్వార్థపరులు, అధికారదాహము కలవారుగానే కనుపించుదురు. కాని వీరందరు ఒక మూసలో పోసిన అచ్చులు మాత్రము కారు. ఉదాహరణకు - రామారెడ్డి తన ఆజ్ఞముందు పారేపాము నిలువవలెనన్నంత అహంకారము కలవాడే కాని కొంత మెత్తని మనస్సు, ఔదార్యము కలవాడు. ఈ విషయము సారంగపాణిచేత అనేకసార్లు 'ఈ కరణముకన్న రెడ్డిగారే నయం' అని పలికించి ఇద్దరి తారతమ్యము వివక్షించినారు. ఇక కరణం వ్యక్తి కాదు. దౌష్ట్యము, మోసముకలని రూపముదాల్చిన పరిణామము; ఇతరుల ధన, మాన, ప్రాణాలు విలువునతీసి మింగుతుండవలె విలకడగా ఉండే నేర్పుకలవాడు. అతని బుద్ధి కత్తికన్న పదును, ఆ కత్తికి ఎరగాని వ్యక్తిలేడు. పాపము పరివక్వమై రెడ్డిగారు దారుణ వ్యాధితో ఉండి తన పాపాలను మననము చేసుకొని పశ్చాత్తాపముతో మరణించితే కరణముగారు ఆ కొద్ది పుణ్యానికి కూడ నోచుకోక లంబాడీలచే హత్య గావింప బడినారు.

ఈ నవలలో కేవలము అమానుషమైన ప్రవర్తన, కక్షలు, హత్యలు, వంచనలేకాక హృదయాహ్లాదకరమైన విషయాలుకూడా ఎన్నో ఉన్నవి. ఉదాహరణకు — సారంగపాణి, రాళ్ళు కరిగించే అతని గానము అతని సౌందర్యారాధన. సహృదయతలు రామరెడ్డిగారి భవంతి, ఆ ఇంటి సొగసు, గృహాలంకరణలు. తెలంగాణములో లేత మొక్కజొన్న కంకులను కాల్చి, వెన్న, మీగడ, మిరియంతో కలిపి తినిన రుచి, దసరా ఉత్సవాలు. బతకమ్మను పేర్చుటకు తెచ్చిన పూలరాసులు. ఆ పూవుల దొంతరులుగా పేర్చుటలో స్త్రీలు ప్రదర్శించిన నేర్పు, స్త్రీల సత్సంప్రదాయ ప్రీతి మొదలైన వానిని చక్కగా వెల్లడించి పాఠకుని మనస్సుకు హాయిని కూర్చినారు.

ఈ నవలలో శృంగారముకూడ ప్రధాన స్థానాన్ని ఆక్రమించినను అతి సుకుమారముగా, ఉదాత్తరీతిలో వర్ణింపబడినదే కాని, ఎక్కడను అనౌచిత్యాన్ని ప్రదర్శించి పరిధులను మించలేదు. రామారెడ్డిగారి కూతురు మంజరి, ఈమె శరీరయష్టి యెంత మనోహరమో, ఆమె హృదయము అంతటి సుందరము. తాను పాణిని ప్రేమించి లోలోన తపించి కృశించిందేకాని ఒక్క పలుకైనా పలుక లేదు. ఆమె చూపులు, అందలి భాష సారంగపాణికి సర్వేంద్రియ తర్పణము గావించినవి.

వ్యభిచారము - దాస్యము రెండును తప్పని భావించిన వనజ పాణిని ప్రేమించినను అతని చేతిలో తానొక విలాసవస్తువు, పశువుకాక, సొగసు మనసు కలిగిన వ్యక్తి అని గ్రహించి, అతనిపై ప్రేమను సోదర ప్రేమగా మార్చుకొని తనను, పాఠకులను ఆనందింప జేసినది.

సారంగపాణి చేత నిరాకరింపబడిన తాయారు బాంధ, ఆమె బుద్ధి ననుసరించి. స్త్రీలౌల్యము గలిగిన వైష్ణవాచార్యులచేత పూరింపబడినది. ఈ పవిత లందరును ఒక ఎత్తు — దాదాపు దేశదిమ్మరిగా పరిగణింప బడిన భిక్షు భార్య, చక్కని చుక్క లంబాడీ లక్ష్మి తన శీల పరిరక్షణ కావించుకొనిన విధానము ఒకఎత్తుగా రచించి తమ విశాల హృదయమును ప్రకటించినారు శ్రీ రంగాచార్యులు.

ఈ విధముగా నవలను అన్ని దృక్పథాలనుండి పరిశీలింపగా ఒక మంజరి సారంగపాణులు తప్ప తక్కిన పాత్ర లన్నియును కవి కల్పనా చిత్రములు కాక నిజముల్లు భాసించును. 1947 సంవత్సరానికి ముందు తెలంగాణ పరిస్థితులు తెలిసినవారికి యీ నవల కేవలము కల్పనా కథ కాక, యథార్థ చిత్రణమని కూడా స్పష్టము కాగలదు. ఈ నవల యితర భాషలలోనికి రావగినది.

నిన్నటి యదార్థము నేటి చరిత్ర. ఈ చరిత్రను యిందులో శ్రీ రంగాచార్యులవారు రసవంతముగా చెప్పినారు. నాకు తెలిసినంతవరకు ఇది వారి తొలినవల. ఈ తొలినవల గుణమునుబట్టి యీ రంగమున వీరికి ఉజ్జ్వల భవిష్యత్తును సూచించుచున్నది. ముందు ముందు వారు యింకను అనేక ఉత్తమ నవలలను రచించి, ఆంధ్రభారతిని అలంకరింపగలరని విశ్వసించుచు వారిని హృదయపూర్వకంగా అభినందించుచున్నాను.

# నీతి అవినీతి

(38 వ పేజీ తరువాయి)

రోజులనుంచీ బాగాఎరుగును, తన కప్పటికే పెళ్ళయింది. భార్య, చదువుపూర్తి కాలేదు కదా అని కాపురానికి రాలేదు. తాను అప్పుడప్పుడు అత్తగారింటికి వెళ్ళివస్తూవుండేవాడు. అయినా భవానితో పరిచయం, ఆకర్షణ, తరువాత చాపల్యం, ఆమెపట్ల తాను కనపరచక పోలేదు. ఆమెకూ ఇష్టమే.

భార్య ఇప్పుడు పుట్టింటికెళ్ళింది పురుటికిగాను. మూణ్ణెల్లైంది భవానిని చూసి. భవానితో మాట్లాడుతున్నప్పుడు, వి ముద్దెట్టుకుంటున్నప్పుడూ మనస్సు కలుక్కు మంటూనే వుంటుంది. భార్య గుర్తుకు వస్తూంటుంది. కాని తాను నిగ్రహం చూపలేడు. కాని అందులో ఒక తృప్తి లేకపోలేదు. ఆ ఉద్రేకంలో ఆనందం లేకపోలేదు.

రామభద్రరావుకి, అరికాళ్ళ నుండి తలదాకా వొణుకు పుట్టుకొస్తున్నది. పురిటికి వెళ్ళిన భార్య, తనను మంచివా డనుకుంటూ వుంటుంది పాపం. తను కనబోయే పాపాయినిగూర్చి తియ్యనికలలూ, తన భర్త, అతడి తెలివితేటలు, ఉద్యోగపుహోదా, అన్నీ తలుచుకుంటూ తృప్తి పడుతూ వుంటుంది. అయినా తాను భవానిని మర్చిపోలేక పోతున్నా డెందువల్లనో !

నీతి చాలా తీక్షణమైనది. నీతికీ, నీతిలేకపోవటానికి మధ్యఅంచు చాలా చాలా సూక్ష్మమైన రేఖామాత్రంగా వుంటుంది.

తారతమ్యాల నెన్నవలసిందే కాని మనసుల్లో నూటికి నూరుపాళ్లు నీతిగా వుండేవాళ్ళు లేరేమో ! ఈ దృష్టితో చూసే ప.అ. చేస్తున్న తప్పేమిటి ? ఆ మూల కాపీ కొడుతున్న కుర్రాడు చేస్తున్న తప్పేమిటి ?

భవానికీ తన జీవితం తనకున్నది.

తనకూ తన పరిధి తనకున్నది.

తన వద్దకు వచ్చేసరికి విలువలు గుర్తుకు రావాలా ?

ఇతరుల దగ్గర తాను తప్పుగా భావిస్తున్న బలహీనత లుంటే; అవి దూష్యాలా ? అసహ్యించుకోవలసినవా ?

రామభద్రరావు క్రిందుమీదై పోయాడు.

మనుషులూ, ఆశలూ, ఆశయాలూ, ఆదర్శాలూ నీతి నియమాలూ, బలహీనతలూ, భంగపాట్లూ, ఇవన్నీ ఎప్పుడూ ఒక్కవిధంగా కలిసిపోయి పరిభ్రమిస్తూ వుంటాయి. బ్రతుకు అనే పరిధిగా గంట కొట్టారు పరీక్ష ముగిసిందన్న సూచనగా.

రామభద్రరావు తలవంచుకుని పరీక్ష హాల్లోంచి బయట పడ్డాడు. ★

# నీవూ-నీచుట్టూ ప్రపంచం

(13 వ పేజీ తరువాయి)

ఆందోళనకారులు పైవారి జోలికి పోవడం లేదు;

కాని రాజధానినగరంలోనూ, ఒరంగల్ పట్టణాల్లోనూ వ్యాపారం చేస్తున్న ఆంధ్ర ప్రాంతీయులపై, ఆంధ్రవుద్యోగులపై, రైతులపైదౌర్జన్యాలు బెదిరింపులు జరుగుతున్నాయి. ఇట్టి అపసవ్య చర్యలను అరికట్టవలసిన బాధ్యత అన్ని పార్టీల నాయకులపైన లేదా ? ప్రత్యేక రాష్ట్రంకొరకు శాంతియుతంగా ఆందోళన చేసుకోవడం అలా కోరేవారు తమ న్యాయమైన ప్రజాస్వామ్య హక్కుగా భావించడం సరైనదే; కాని తెలుగు జాతీయులు కాని ఇతర భారతీయులందరికీ తెలంగాణాలో వున్న పౌరహక్కులు ఆంధ్రప్రాంతీయులకు నిరాకరించడం దారుణం కాదా ? అన్ని పార్టీల నాయకులను తెలుగుజాతి అడుగుతున్న ప్రశ్న యిది !!

సూటిగా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పలేనివారు ఎవరూ రాజకీయ నాయకులు కాజాలరు. ప్రజాసేవకులు అసలే కారు.

ఇప్పటికైనా తెలుగుదేశ అభివృద్ధిని తెలుగు ప్రజల క్షేమాన్ని కోరేవారంతా ఐక్యంగా నిలబడాలని మనవి చేస్తున్నాం. ప్రాంతీయ విద్వేష ప్రచారాన్ని అరికట్టండి. అర్థ శతాబ్దంపాటు ఆంధ్ర మహాసభ ద్వారా నైజాంసంస్థానంలోనూ, ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోనూ తెలుగు ప్రజలందరూ ఏకంకావాలని, ఒకే విశాలాంధ్ర రాష్ట్రాన్ని ఏర్పరచుకోవాలని కృషిచేసిన చరిత్రను గుర్తు చేసుకుందాం ! నైజాం నవాబుకు, దేశముఖ్‌లకు వ్యతిరేక పోరాటంలో అసువులర్పించిన తెలంగాణా అమరవీరులను స్మరించుదాం. రాజకీయ విభేదాలతో, పార్టీ స్పర్థలతో నిమిత్తం లేకుండా తెలుగుభూమి సమగ్రతను, తెలుగు ప్రజల శ్రేయస్సును కాపాడేందుకు కృషిచేద్దాం !

Edited, Printed and Published by Maddukuri Chandrasekhara Rao, at Swatantra Art Printers, Vijayawada-4